ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 142

# దయ్యపు శాస్త్రము

## (DEMONOLOGY)

మార్కు 16:9 "ఆదివారము తెల్లవారినపుడు యేసు లేచి, తాను ఏడు దయ్యములు వెళ్ళగొట్టిన మగ్దలేని మరియకు మొదట కనబడెను".

విలియం బ్రెన్హాము అను నన్ను సృజించినపుడు, నేను జగత్తు పునాధికి మునుపే యుంటిని, ఆయన నా ఉనికిని (ప్రాణి) నా ఆత్మను చేసియుండెను. అయితే నేను ఎరిగినంతవరకు దానిని గూర్చి నాకు ఏమియు తెలియదు. కానీ... నేను అక్కడ ఉ న్నాను. (యోబు 38:4-7, సామెతలు 8:22-31) ఓ, మీరు దానిని గ్రహించుచున్నారని నేను నమ్మను. కాని ఇప్పుడు ఒక్క నిమిషము, జగత్తు పునాది వేయకమునుపే వారిని ఎరిగియున్నానని యేసు తన శిష్యులకు చెప్పెను, మరియు లోకము పుట్టకమునుపే ఆయన మనలను ఆయనలో ఎన్నుకొన్నాడని పౌలు చెప్పాడు (ఎఫెసీ 1:3-4).

ఇప్పుడు నాలోని కొంత భాగము అచ్చట యున్నది. ఆర్మన్ నెవిల్, మిగిలిన వారు, లోకము ప్రారంభము కాకమునుపే క్రీస్తు యేసులో ఉన్నారు అది నా విశ్లేషణ ప్రకారముగా ఉన్నది. కాబట్టి ఈ దినమున ఆ ఆత్మను కలిగియున్న ప్రజలు, ఈ దూతల సమూహంలోని ఒక భాగమైయున్నారు. వారు దేవుని చుట్టూ తిరుగుచున్నారు. వారు ఎన్నడు. పడిపోలేదు కానీ, వారు పరలోకములో సాతానుని అబద్ధమును ఎదిరించియున్నారు.

(యెషయ 14:12-15, యెహెజ్కేలు 28:11-19)

ఇప్పుడు రెండు వంతుల భూమి పాపములో మునిగియున్నది. దానికంటే ఎక్కువనే చెప్పవచ్చు. వారే మూడు వంతులలో రెండు వంతులు పై నుండి పడద్రోయబడినవారు, (ప్రకటన 12:3-4) ఆ దయ్యపు ఆత్మలు ప్రజలలోనికి వచ్చి వారి దేహములో నివాసము చేయుచున్నవి... అవి ఒకప్పుడు ఉండినవై, ఇప్పుడు ప్రజలలోనికి వచ్చి ఒక స్వభావమును వారికి ఇచ్చుచున్నవి.

వాటిలోని ఏడు దయ్యములను మగ్దలేనే మరియలో నుండి యేసు వెళ్ళగొట్టెను (1) గర్వము (2) డంబయు (మేము గొప్ప ప్రజలము చూశారా?) (3) అపవిత్రత (4) అసభ్యత (5) బూతులు (6) పోటీలు (7) కలహము, ఇవన్నియు (లూకా 8:1-3,

మార్కు 16:9 - 10).

ఈ దయ్యములు ఆత్మరాజ్యములో ఉన్నవి. వాటిని మనము నరముల బలహీనత, మానసిక కృంగుబాటు తల బిరుసు ఆత్మలు, చిరాకుపరచే భక్తిహీనపు ఆత్మలు పిచ్చితనము, లోక సంబంధమైన ఆత్మలని పిలుస్తాము. చీకటి ఆత్మ, త్రాగుట, పొగ త్రాగుట, దురలవాట్లు అని కూడా

యేసు వాటిని దయ్యము అని పిలిచాడు. ఇప్పుడు “దయ్యము” అను మాటకు అర్థము “భాదించువాడని” మనకందరికి తెలియును. బాధ పెట్టువాడే దయ్యము, వాడే దుష్టుడు, ప్రతిరోగము దయ్యానిదే, నీవు దానికై దేవునిని నిందించలేవు. చూశారా? దయ్యమునకు సంబంధించినది.

భౌతిక రాజ్యములోని కొన్ని దయ్యములకు దేవుని ప్రవక్త కొన్ని పేర్లు పెట్టాడు. అవి కణితి, క్యాన్సర్, గుండెనిమ్ము, కీళ్ళవాతము, కంటి శుక్లము, వాత రోగము, క్షయరోగము, మూర్ఛలు, ఉబ్బసం, చర్మ వ్యాధులు, పుండు, చెముడు, గ్రుడ్డితనము మొదలగునవి.

ఆత్మ సంబంధమైన రాజ్యములోని అపవిత్రాత్మలకు ప్రవక్త పెట్టిన పేర్లు (అ.కా. 8:7), అనుమానించే ఆత్మ, మూఢ నమ్మకము, అవిశ్వాసము మరియు పాపము. అనేకసార్లు ఒక మతము రూపములో అవి వచ్చును. క్రైస్తవ్యమును అనుకరించుచున్న దయ్యములు, మీరు అలాంటి వ్యక్తిని ఎన్నడైనా చూశారా? కాబట్టి దయ్యములు తిన్నగా క్రైస్తవుల మధ్యనే పనిచేయును.. అవి అనుకరణ చేయును, అవి భక్తిగా ఉండును, వారు అబద్దమాడుతారు. ( 1రాజులు 22:19-29) లేక తప్పుడు సిద్ధాంతముతో వస్తారు. (గలతీ 6:6-10, 2 కొరింథీ 11:1- 4).

దేవుని ప్రవక్త అన్నాడు, ఇప్పుడు యేసుక్రీస్తు నామములో ఈ క్యాన్సర్ అను దయ్యమును శపిస్తున్నాను. అతనిలో నుండి అది బయటకు వచ్చునుగాక! కానీ ఇప్పుడు, ఈ రోగమును ఏది ప్రారంభించినది? నీవు మానవునిగా జన్మించక మునుపు ఒక ఆత్మగా యున్నట్లు గాని ఇప్పుడు, మొదటిగా అది వ్యాధిగా మారుటకు ముందు ఒక ఆత్మగా అది ఉన్నది. కొన్నిసార్లు ఈ కణితులు ఒక ప్రక్కకు వ్రేలాడినట్లుగా, పొడవుగా, అడ్డముగా, మరియు రకరకములుగా వ్యాపించును. వాటికి ఒక రూపము లేదు. ఏలయనగా అవి ఆత్మరూపములో యున్నవి. ఆత్మకు రూపము లేనట్లుగా. కానీ, అది కణములు వృద్ధిచెందుటయైయున్నది. అది కొన్ని కణముల సముదాయమైయున్నది. నీలోనే యుండును, ఇప్పుడు ఒక కణితిగాని, క్యాన్సర్ ని కణములను వృద్ధి చేస్తుంది, ఎదుగుతూ, ఎదుగుతూ, ఎదుగుతూ వుంటుంది. అది తినుకుంటూ నీలోని జీవమును

పీల్చివేయుచున్నది. అది నీ రక్త ప్రవాహముపై జీవించుచున్నది. శుక్లములు, ఒకకంటిలోని జిగురును తీసుకుని, దాని మీదనే పెరుగుటకు ఆరంభించును. దానిపై తన్ను తాను కప్పుకొనును. చివరకు నీ కన్నులను మూసివేయును. వాటిలో కొన్ని లోనికి వస్తాయి, కొన్ని లోపలకు వెళ్ళవు. ఉదా: టి.బి. అది ఒక చిన్న బీజమువలెలోనికి వస్తుంది. దాని పరిమాణమునకు సరిపోయినది ఏదీ లేదు,

అనగా అది అంత సూక్ష్మమైనది. అదే పరిమాణము కలిగిన బీజము ఒక ఏనుగును ఒక కీటకమును తయారు చేస్తుంది. దాని పరిమాణమునకు సరిపోయినది ఏదీలేదు. అనగా అది అంత సూక్ష్మమైనది.

ఆ బీజములలో కొన్ని శరీర రూపాన్ని ధరిస్తాయి, కొన్ని ధరించవు, కొన్నయితే కణములలో ఎన్నడూ ప్రవేశించవు. కొన్నైతే ఆత్మగా మారి మనిషి ఆత్మను వేధిస్తాయి.

ఇక్కడ కూర్చొన్నవారిలో ప్రతి ఒక్కరు దేనితో ఒక దానితో నింపబడియున్నారు. (ఎఫెసీ 2:1-2) నీవు దేనితోనో నింపబడి యున్నావు. నీవు దేనితోనో పూర్తిగా నింపబడియుండకుండా నీవు అక్కడ కూర్చొనలేవు. నీవు తటస్థముగా నిలబడియుండలేవు. నీవు దానిని చేయలేవు. నీలో ఒక జీవమును నీవు కలిగియున్నావు. ఆ జీవము నిన్ను నడిపిస్తుంది. ఆ జీవము ఒక ఆత్మద్వారా పరిపాలించబడుతుంది. నీవు లోకమును, లోక కార్యములను ప్రేమిస్తూ, పూర్తిగా లోకము తోనైనా నింపబడియుంటావు. (1యోహాను 2:15-17) దేవుడు నీకు దయ చూపునుగాక! లేక నీవు ఏదో సంఘశాఖ సిద్ధాంతములతో పూర్తిగా నింపబడి, ఏవో చిన్న ప్రార్థనలు చెప్పుకుంటూ, ఏదో చనిపోయిన వ్యక్తులకు ప్రార్థన చేయటం చాలు అనుకుంటూ, లేక ఏదో ఒక విధమైన గురుతును నీమీద వేసుకొంటావు. దేవుడు నీకు దయచూపును గాక.

నీవు ఎంతో మతముతో నింపబడియుండవచ్చు. ఇంకనూ అది చెడ్డదే. అది నిజము. అంత్యదినములలో వారు చాలా భక్తిగలవారుగా ఉంటారని, పైకి భక్తిగల వారమని నటించుచూ దాని శక్తిని ఎరుగని వారుగా ప్రజలు ఉందురని, మరియు అట్టివారికి విముఖుడవైయుండుమని బైబిలు చెప్పుచున్నది. (2తిమోతి 3:1-5) నీవు పూర్తిగా మతముతో నింపబడిన వాడవైతే, నీవు దౌర్భాగ్యుడవు. కేవలము మతమును కలిగిన వాడవైతే నీవు దౌర్భాగ్యుడవు, అంతే, నీవు పూర్తిగా ఆచారములతో నింపబడియుంటే, నీవు ఏమి మాట్లాడుచున్నావో ఎరుగని స్థితిలో నీవుంటే, నీవు పూర్తిగా లోకముతో నింపబడి యున్నట్లైతే నీవు గ్రుడ్డివాడవై యున్నావు.( ప్రకటన 3:15-18)

దేవుడు సౌలుకు ఏమి చేశాడో నీకు తెలుసా? అతనిని నడిపించుటకు దేవుడు అతనికి ఒక దురాత్మను ఇచ్చాడు (1సమూయేలు 16:14) ఒక వ్యక్తి పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును తిరస్కరించినపుడు, నిన్ను నడుపుటకు దయ్యమును నీవు నీలో కలిగియుంటావు. అది ఖచ్చితమని బైబిలు చెప్పుచున్నది.

ఒక వ్యక్తి దేవుని ఆత్మచేత నడిపించబడినట్లయితే, (రోమా 8:14) దేవుడు ఆ వ్యక్తిలో తాన్నుతాను బయలు పర్చుకుంటాడు, అవునండి. దేవుడు దానిని వాగ్దానము చేశాడు కూడా. కాబట్టి ఆ విధముగా చేయుటద్వారా, పరిశుద్ధాత్మయే ప్రజలను

నడిపించునని, దానిపట్ల దేవుడే శ్రద్ధ వహించునని, ఇప్పుడు మనము తెలుసుకొంటాము.

ఇప్పుడు నేను మరొక సంగతి చెపుతాను. దురాత్మ సౌలును నడుపుటకు ఆరంభించినపుడు, అతనిని నడిపినది దురాత్మయే. మరియు ఈ దినమున పరిశుద్ధాత్మ తిరస్కరించబడినపుడు, అది ఏమి చేస్తుంది. నిన్ను నడుపుటకు ఒక దురాత్మను నీవు పొందుతావు. ఇప్పుడు వినండి, నేను మిమ్ములను గాయపరచగోరుట లేదు, కాని మీరు దీనిని పొందాలని కోరుచున్నాను. చూశారా. వారి దినములో జరిగినట్లుగానే మన దినమున పరిశుద్ధాత్మ వారిని నడుపుటకు ఇష్టపడనపుడు, వారు దురాత్మను పొందుతారు. దురాత్మతో ఏమి జరుగుతుంది? అపుడు దురాత్మ వారిని నడుపుటకు కోరుకొంటుంది.

ఇప్పుడు గమనించండి, వారికి దేవుడు వారి న్యాయాధిపతిగా ఉండుటకు ఇష్టము లేదు. ఈ దినమున పరిశుద్ధాత్మ వారికి న్యాయము తీర్చుటకు వారు ఇష్టపడుట లేదు. ఆ కారణము చేతనే వారు సమూయేలును త్రోసివేసిరి (1 సమూయేలు 8:1-22). ఏలయనగా అతని తీర్పు దేవునిదైయున్నది. అది లేఖ నానుసారముగా ఉన్నది. మరియు వారు ఆత్మచేత నడిపించబడుటకు ఇష్టపడక పోయిరి. ఒక శాఖ సంబంధమైన మనిషి కొరకు వారు పరిశు ద్ధాత్మను త్రోసివేసిరి. అపుడు వారు దేనిని పొందారు? వారిని నడుపుటకు ఒక దురాత్మను పొందారు. ఈ దినమున ప్రజలు దేవుని ఆత్మచేత వారిని నడిపించుటకు ఇష్టము లేదు. పరిశుద్ధాత్మ వారికి తీర్పు తీర్చుట వారికి ఇష్టము లేదు. అది నిజము, సోదరులారా, పరిశుద్ధాత్మ వారికి తీర్పు తీర్చుట వారికి ఇష్టము లేదు.

కాబట్టి ఇప్పుడు భూమి మీద మీరు చూస్తున్న ఈ కార్యములన్నియూ ఆదికాండములో ప్రారంభించబడియున్నవి. ఏలయనగా ఆదికాండము, బైబిలు యొక్క విత్తనముల గ్రంథమైయున్నది. అన్నిటికి ప్రారంభము అదే కాబట్టి మీరు చూశారా, ఆ దినములో "ఆ మనుష్యుల మీద పనిచేసిన ఆ ఆత్మలు, ఈ దినమున మనుష్యుల మీద కూడా నివశించుచున్నవి, చూశారా? ఒక మనిషిని సాతాను తీసుకొన్నప్పటికిని ఆ ఆత్మ ముందుకు జీవించుచునే యుంటుంది.

దేవుడు తన మనష్యులను తీసుకొన్నప్పటికీ ఆ ఆత్మ జీవిస్తూనే ఉంటుంది. అది యేసుక్రీస్తును నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా చేస్తుంది (హెబ్రీ 13:8). ఆయన యేసుక్రీస్తును తీసుకొన్నప్పటికీ, ఆత్మ, ఆ పరిశుద్ధాత్మ తిరిగి వచ్చియున్నది. యుగములన్నింటిగుండా సంఘములో తన ప్రజలపై ఆ ఆత్మ పనిచేయుచున్నది. ఏలయనగా దేవుడు మనుష్యులను తీసుకొనును, కానీ, తన ఆత్మను కాదు. అలాగే సాతాను తన మనుష్యులను తీసుకొనును. అదే ఆత్మలను మీరు కనుగొంటారు. వారి స్వభావమును గమనించండి.

ఉదా, లూకా 8:29-30లలో ఆ మనిషి వంటి ఒకనిని మనము చూచినపుడు,

అది ఎన్నడూ మీరు ఆ మనిషైయున్నాడని తలంచవద్దు. అది ఆ మనిషిలోని దయ్యమైయున్నది. ఓరెగాన్లో ఆ రాత్రి నేను వేదిక మీద ఉండగా నన్ను చంపుటకు ప్రయత్నించిన ఆ పిచ్చివాడు.. అది అతనిలోని దయ్యము ఆ కార్యము చేసినది.

తప్పుడు వైఖరి ద్వారా నీవు ఎన్నడూ ఒక దయ్యాన్ని వెళ్ళగొట్టలేవు. దానిని చేయుటకు ప్రేమ కావలసియున్నది. ఈ లోకములో అతిశక్తి వంతమైన శక్తి ప్రేమయైయున్నది (1 కొరింథి 13:1-8). ఇప్పుడు మీరు గమనించండి, దయ్యము ఎల్లప్పుడు ద్వేషిస్తుంది. ద్వేషము దయ్యముదై యున్నది. ప్రజలు ఒక వ్యక్తిని ద్వేషించినపుడు, గుర్తుంచుకోండి, తృణీకరించునది, అసహ్యపడునది ఒక భయంకరమైన దెయ్యమైయున్నది. నీవు తప్పక దానిని చేయకూడదు.

ఇప్పుడు ఓరెగాన్లోని ఆ మనిషిలో, గెరాసేనుల దేశములో నుండి వెళ్ళగొట్టిన పందుల మందలలోని దురాత్మలు కొన్ని ఉన్నవి. (లూకా 8:26-39) (మార్కు 5:1-20). పిచ్చి ఆసుపత్రులలో ఉన్న ఆదీన ప్రజలు తమ తలలను ఆ కిటికి చువ్వలకేసి, గదులకేసి బాదుకొంటారు. గుర్తుంచుకోండి. దయ్యములు ఎన్నడూ చావవు. దయ్యములు ఎల్లపుడూ జీవిస్తూనే ఉంటాయి. కానీ, ఒక సమయము రాబోవుచున్నది. అవి చనిపోవలసియున్నది. అవి పూర్తిగా నామ రూపములు లేకుండా నాశనము చేయబడతాయి (ప్రకటన 20:10). అయితే ఇప్పుడు అవి జీవించుచున్నవి, ఒక తరము నుండి మరొక తరమునకు మానవాళిపై పనిచేయుచున్నవి. వాటిలో కొన్ని క్యాన్సర్ రూపములో ఉన్నవి, కొన్ని మూర్ఛవ్యాధుల రూపములో ఉన్నవి, కొన్ని క్షయవ్యాధి రూపములో ఉన్నవి. అవి (ఆత్మలు) శరీరంలో ప్రవేశిస్తాయి. కాని ఒక వ్యక్తిలోనికి ప్రవేశించనంత వరకు, నిజానికి అవి శక్తి హీనమైయున్నవి. అవి ఒక వ్యక్తి ద్వారా పనిచేయవలసియున్నది. అప్పుడు అది ఒక తలంపును తెచ్చును. అది పరిశు ద్ధాత్మభూమిని ఆవరించినట్లుగా, అది నీలోనూ నాలోనూ ప్రవేశించనంతవరకు అది నిస్సహాయమైయున్నది. ఇప్పుడు ఒక కూటము జరుగుచున్నపుడు, ఒక దురాత్మ కూటములో ఉన్నది. ఆ దురాత్మ ఒక వ్యక్తిని పట్టుకొని, ఆవ్యక్తిద్వారా అది పని చేయనంతవరకు అది ఏ మాత్రము హాని చేయదు. కాని అది ఒకరి ద్వారా పని చేసినపుడు, అది తప్పక నష్టమును జరిగించును. కారణము అది ఒక దురాత్మయైయున్నది. అలా ఒక వ్యక్తి ద్వారా పని చేయుటకు గానూ పరిశుద్ధాత్మ ఇక్కడ ఉన్నది. అది కనుగొనినప్పుడు, అది ఆ వ్యక్తి ద్వారా మంచి చేయును.

చూశారా, ఆ రెండు ఆత్మల యొక్క ఉద్దేశ్యములు, లక్ష్యాలు? అది ఎలా వున్నదో

కనిపెట్టండి. వార్యి క్రియలను గమనించండి. వారి ఫలములను గమనించండి. (ఎఫెసీ 5:9, రోమా 6:21) అప్పుడు నీ మీద ఏ ఆత్మ వున్నదో చూడగలవు. నీవు ఆత్మద్వారా ప్రేరేపించబడుచున్నావు. నీకు ఆత్మలేని ఎడల నీవు చనిపోయిన వాడవు. నీవు ఆత్మను కలిగియున్నట్లయితే అది నీ జీవితమును ప్రేరేపించుము. నీ జీవితము క్రైస్తవ ఫలములను ఫలించినట్లయితే (గలతీ 5:22-23), అది క్రైస్తవ ఆత్మయైయున్నది.

ఇప్పుడు ఈ దురాత్మను గమనించండి. వాడు బయటకు వెళ్ళి, విశ్రాంతి వెదకుతూ, నీరులేని చోట్ల తిరుగుచుండును. బైబిలు చెప్పుచున్నది, వాడు విశ్రాంతి దొరకనందున (లూకా 11:24-26) వాడంటాడు, నేను విడచి వచ్చిన నా ఇంటికి తిరిగి వెళు ృదుననుకొని, తన స్వంత ఇష్టముతో బయటకు వెళ్ళిన దయ్యము, మరలా తన స్వంత ఇష్టముతో తిరిగి వచ్చుచున్నాడు, మీరు గమనించారా? వాడు ఒకప్పుడు తాను నివసించిన ఇంటికి తిరిగి వెళ్ళి (వ్యక్తిలోనికి), అది ఊడ్చబడి, అమర్చబడి శుద్ధి చేయబడియుండుట చూచి, అతనిలో దోషారోపణ అంతా పోయినది. ఓ, అతడు ఒక చక్కని నిజమైన సంతోషకరమైన విశ్వాసి కానీ, అతడు ఖాళీగా వున్నాడు, ఇప్పుడు వాడంటాడు, ఆ ఏడు దురాత్మలతో, ఇక్కడకు (ఈ ఇంటిలోనికి రండి, ఆ మనుష్యుని కడపటి స్థితి మొదటి దానికంటే చెడ్డగా వుంటుంది. మీరు దయతో దీనిని గ్రహించండి. అది సత్యమని బైబిలు చెప్పుచున్నది. వాడు తిరిగి ఈ ఇంటికి వచ్చును.

మరొకసారి వినండి, క్రీస్తును తన స్వంత రక్షకునిగా ఒప్పుకున్న వ్యక్తి, తన దుష్టత్వములో నుండి మళ్ళుకొని యున్నాడు, సారా త్రాగుట మానివేశాడు, పొగత్రాగుట మానివేశాడు, అబద్ధమును మాని వేశాడు, దొంగతనమును మానివేశాడు, అతడు శుద్ధి చేయబడ్డాడు, ఊడ్చివేయబడ్డాడు. తన ఇంటిని ఊడ్చియున్నాడు, అతడు నెమ్మదిగా వున్నాడు. కాబట్టి ఈ దురాత్మ తిరిగివచ్చి ఆ ఇంటిని కనుగొన్నాడు. అప్పుడు వాడు వెళ్ళి, తనకన్నా చెడ్డవైన మరో ఏడు అపవిత్రాత్మలను వెంట బెట్టుకుని, ఆ వ్యక్తిలోనికి వచ్చును. వాడిని లోనికి రాకుండా పట్టుకొనుటకు బలవంతుడు లేనపుడు – నమ్మునట్టి విశ్వాసము. నీ ఇంటిలోని బలవంతుడు, నీ విశ్వాసమే. ఆ బలవంతుడు అనగా విశ్వాసము వాడిని దూరముగా నిలబడు. అంటాడు (మత్తయి 12:22-29) అది అంతే బైబిలు చెప్పుచున్నది, ఆ మనిషి యొక్క కడపటి స్థితి అతని మొదటి స్థితి కంటే 7 రెట్లు చెడ్డగా వుంటుంది. వాడు తిరిగి వచ్చినపుడు, ఈ ఇల్లు ముందే ఆక్రమించబడియుంటే, వాడు లోనికి రాగలిగేవాడు కాదు.

సాతాను నెమ్మదిలేని వాడుగా వున్నాడు, దయ్యపు శక్తులు తిరుగులాడుచున్నవి. నీకు విశ్వాసమున్నంత వరకు, స్వస్థత, రక్షణ, శుద్ధీకరణ నిలచివుంటాయి. నీ యొక్క వ్యతిరేఖమైన ఒప్పుకోలు ద్వారా నీ విశ్వాసమును నీవు పోగొట్టుకుంటావు. ఇప్పుడు స్నేహితులారా, ఏదో ఒక విధమైన మనస్తత్వ శాస్త్రము నుండి నేను దీనిని మీకు చెప్పుట

లేదు. మీ అందరికి తెలుసు. ఎన్నో సంవత్సరాలుగా నేను దయ్యములతో వ్యవహరించుచున్నాను. నీవు కేవలము దానిని ఎరిగియున్నట్లయితే, రాత్రి కూటములు ముగించబడిన వెంటనే, కొన్నిసార్లు ఏమి జరుగుతుందో తెలుసా, మీకు తెలియదు, గుర్తుంచుకో, నీవు బహుగా ఎరిగి యుండవలసినది. కేవలము ఏదో అక్కడ నిలబడి ముందుకు వెళ్ళవద్దు, కారణము, దాని వలన ఏమి ప్రయోజనము లేదు. నిజానికి ఒక దయ్యము నీకు లోబడవలసియున్నచో వాడు దానిని గుర్తిస్తాడు. నీవు ఎంతో బిగ్గరగా కేకలు వేశావు అని కాదు, నీవు ఎంతో నూనెను తలమీద రాసినావని కాదు, దానికి ఆధారమైన దానినే వాడు అక్కడ గుర్తిస్తాడు. అది సత్యమైయున్నది. (మార్కు 6:12-13).

ఇది భయంకరమైన దినము, ప్రజలు అంతటా చెదరగొట్టబడియున్నారు. కొన్ని వారముల క్రితము నేను ఒక పెద్ద గుడారము క్రింద నిలబడి యున్నాను. అక్కడ ఒక వ్యక్తి తాను దయ్యములను వెళ్ళగొడతానని చెప్పాడు. దాని గురించి నాకు సందేహము లేదు. కాని దురాత్మలు, క్రూరమైన, ప్రజల పట్ల ప్రేమలేని జీవితాలు జీవించేవారి ద్వారా వెళ్ళగొట్టబడవు. ఈ లోకములోని అతి శక్తి వంతమైన ఆయుధము ప్రేమయే.

నీలోపల ఒక బాటయున్నది, ఆదాము, హవ్వలు మొదలు కొని ప్రతి మనిషిని దేవుడు ఆబాట అనే స్థలమునొద్దనే యుంచాడు. అదే స్వీయ చిత్తము, నీవు జీవించటమా లేక చనిపోవటమా! ఏదో ఒకటి నీవు కోరుకోవాలి. అదే, మంచి చెడుగాని ఎరిగి యున్న వ్యక్తిగా దేవుడు నిన్ను చేశాడు. నీవు ఏ ఆత్మను నీలో ఆదిపత్యము చెలాయించనిస్తావో ఆ ఆత్మ యొక్క ఫలములను నీవు ఫలిస్తావు. నీలోపల వున్నదాని ద్వారా నీ జీవితము పెత్తనము చేయబడుతుంది. చాలామంది బయటవున్న పంచేంద్రియములపై ఆధారపడతారు. వారు మంచివారే, నాకేమియు వ్యతిరేఖత లేదు, కాని వారు 6వ జ్ఞానేంద్రియమైన విశ్వాసముతో సమ్మతిస్తే మంచిది. ఈ ఆత్మ రెండు విధములుగా వున్నది. వాటిలో ఒకటి దేవుని ఆత్మ, మరొకటి దయ్యపు ఆత్మ, నీవు ఒకేసారి యిద్దరు యజమానులను సేవించలేవు (మత్తయి 6:24). నీవు సంపూర్ణముగా దీనికైనా, లేక మరొక దానికైనా లొంగుతావు. నీలో దేవుని ఆత్మ వున్నట్లయితే (రోమా 8:9), నీవు విశ్వాసమును కలిగియున్నావు, మరియు దేవుడు వ్రాసిన ప్రతిమాటను నీవు నమ్ముతావు. ఆమెన్.

References:

1. ఆదికాండము మీద ప్రశ్న-జవాబులు
2. కాలముయొక్క ఆత్మీయ సూచనలు. పేరా, 67
3. పట్టుదల (62-0608) పేరా 115
4. ఊరక నిలుచుంది చూడుడి, పేరా, 52

5. దేవుడు ఎన్నుకొనిన ఆరాధన స్థలము (65-0220) పేరా. 127.

6. మన నిరీక్షణ దేవునికై అయి ఉన్నది. పేరా. 48

7. దయ్యపు శాస్త్రము (భౌతిక రాజ్య మండలం) పేరా 42-47

8. పరిశుద్ధాత్మ ఎందుకొరకు ఇయ్యబడెను. పేరా. 137

10. అప్పుడు యేసు వచ్చి పిలిచెను (64-0417) పేరా 10-11

11. ప్రశ్న-జవాబులు (59-1223) పేరా 36-41

12. ఏకత్వముయొక్క ఐక్యత. పేజి. 8

13. Investments................. (63-0803) పేరా. 59

14. వ్యాధులు మరియు బలహీనతలు. పేరా 26-28

15. ప్రజలు ఎందుకు అటు-ఇటు ఊగుచున్నారు? పేజి. 28

16. పట్టుదల (62-0218) పేరా. 23

**Translator : Pastor Daniel Kattupalli,**

Kuntamukkala, Krishna Dt, A.P. India

---

Spiritual Bulding Stone No. 142
from the Revealed Word of this Hour, compiled by :
Pastor Gerd Rodewald, Friendenstr.
69, D-75328 Schomberg, Germany.